# మినీ కథ

## సంతోషి



జి.గోపాలకృష్ణ

సాయంత్రంవరకూ "వుక్కూ వుక్కూ" అని వూసులు చెప్పిన సంతోషి పెంకు లెగిరిపోయేలా ఏడవటంతో విజయకి బెంగ పట్టుకుంది. ఏదీ! ఈ పదో తారీకు వస్తే మూడువెళ్ళ నాలుగునెలల వయసు వస్తుంది సంతోషికి. పెళ్ళయిన అయిదు సంవత్సరాలకు అపురూపంగా పుట్టిన సంతోషిని గారాబంగా పెంచడం మొదలెట్టింది విజయ.

పాపనోటికి స్తన్యం అందించింది విజయ. వ్చ్....లాభంలేదు. "వుక్కూ వుక్కూ" అంది విజయ. సంతోషి ఏడుపు ఆపలేదు సరి కదా ఎక్కువచేసింది!

"కాళ్ళూ చేతులూ మొహం కడుక్కోకుండా నిదే పిల్లని తాకవద్దన్నానా" భర్త గోపాలం మీద విరుచుకుపడింది విజయ. "వెధవ కరెంటిప్పుడే పోవాలా"-విసుక్కుంది.

సంతోషి ఏడుపు తారాస్థాయి నందుకుంది. ఇంతలో అదృష్టమో ఏమో కరెంటు వచ్చింది. ఫానుగాలి తగిలినా సంతోషి ఏడుపు తగ్గలేదు....

"నిన్న పక్కింటిది వచ్చింది.దాని కళ్ళే పడివుంటాయి. ఇలా పాపని పట్టుకోండి" అని భర్త చేతిలో వుంచి మిరపకాయలూ వుప్పు, బియ్యం కాలవలో దిష్టివేసి వడేసింది విజయ.

మూడు నెలల అందమైన సంతోషి మొహం ఎర్రగా వుంది.

భుజంమీది నించి పాపని కింద పరుపు మీద పడుకోపెడదామని గోపాలం పావని కిందికి దించుతుంటే పాప కాలి వేళ్ళమధ్య చీమ కనిపించడంతో తీసేసి నలిపి పారేశాడు గోపాలం.

ఇంతలో విజయ వచ్చింది "పాపని ఇలా ఇయ్యండి" అంటూ. పాప కూడా మెల మెల్లగా వూరుకోవడం మొదలెట్టింది.

తల్లి పాలకోసం సంతోషంతో సంతోషి నోరు విప్పింది. "చూశారా దిష్టి తీసేశాను. పాప వూరుకుంది!" అంది విజయ.

గోపాలం ఎందుకు నవ్వాడో గోపాలానికే తెలీలేదు !!




# కొలంబోటని కథ

కొత్తగా పెళ్ళయిన జంట హ్యాపీగా హనీమూన్ ముగించుకురాగానే, అబ్బాయి తరపు గరల్‌ఫ్రెండ్స్, అమ్మాయి తరపు బాయ్‌ఫ్రెండ్స్ కొత్త జంటకు ఓ ఏడంతస్తుల ఫైవ్‌స్టార్ హోటల్లో రూఫ్‌గార్డెన్ డిన్నర్‌పార్టీ ఏర్పాటుచేశారు.

ఆడా, మగా తేడాలేకుండా అంతా ముందు లైట్‌గా వెట్ పార్టీ చేసుకుని, రాక్ అండ్ రోల్ డాన్సులు చేసి, వీడియోలో బ్లూ ఫిల్ములు ఎంజాయ్‌చేసి తెల్లవారు ఝామున రెండింటికి గుంపులు గుంపులుగా లిఫ్ట్ దిగసాగారు.




ఓ ట్రిప్‌కు పదిమందికంటే ఎక్కువమంది ఎక్కడానికి వీలులేని లిఫ్టు కావడంతో తూలి పడిపోతూ ఒకరిమీదొకరు వరిగిపోతున్న వారిని, హోటల్ బేరర్స్, లిఫ్టు బాయ్ సాయంపట్టి ఎలాగో కార్లలోకి చేరుస్తున్నారు.

చివరికి, కొత్త జంట లిఫ్ట్‌లో దిగుతుండగా మధ్యలో కరెంటు పోవటంతో, లిఫ్ట్‌లో చీకటి పడిపోయింది: లిఫ్ట్‌లో ఇద్దరు బేరర్లు, లిఫ్ట్‌బాయ్ మాత్రమే వున్నారు.

"భయం లేదు మేడమ్! మా హోటల్‌కు సెల్ఫ్ జనరేటరుంది ! ఇలా ఎప్పుడైనా కరెంటు పోతే నిమిషాల్లో జనరేటర్ పని చేయటం మొదలవుతుంది.... అయితే అంతవరకు ఓపిక పట్టాలి" అన్నాడు లిఫ్ట్‌బాయ్ ధైర్యం చెబుతూ.

తరువాత అయిదు నిముషాలకు జనరేటర్ పనిచేయడంతో లిఫ్ట్‌లో క్రిందకొచ్చి, కొత్త దంపతులు ఇంటికి చేరాక బ్రైడ్ "కొత్త ఇంటికి వచ్చేదాకా ఆగకూడదూ!? లిఫ్ట్‌లో కరెంటు పోయినప్పుడే .... చిలిపిపనులు చేస్తూ ముద్దు పెట్టుకోవాలా?...."అంది కోపంగా.

"అయ్యో! ఆ పనులేవీ నేను చేయలేదు డియర్!" అన్నాడు ఏడుపు ముఖంతో, బ్రైడ్‌గ్రూమ్.